


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

16 ఫిబ్రవరి,2025 ఆదివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# సర్వేకు పైసావసూల్



**నల్లగొండ నవభూమి :** ఓ రైతుకు చెందిన ఎనిమిది గుంటల భూమి సర్వే చేసేందుకు సర్వేయర్ రూ.15వేల లంచం డిమాండ్ చేయగా, కాళ్లావేళ్లా పడి బతిమాలితే రూ.12వేల లంచం తీసుకొని సర్వే చేసేందుకు అంగీకారించాడు. ఆ డబ్బు ముందే ఇవ్వాలని డిమాండ్‌తో విసిగిన సదరు భూయజమాని చివరికి అవినీతీ నిరోధకశాఖను ఆశ్రయించి లంచం డబ్బులిస్తూ అతడిని పట్టించిన ఘటన శుక్రవారం చర్చనీయాంశమైంది. మఠ్రిగూడ మండల ఔట్‌సోర్స్ సర్వేయర్ ఎల్.రవి రూ.12వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడగా, జిల్లాలో ల్యాండ్ సర్వేయర్ల అడ్డగోలు ముడుపుల దందా మరోమారు చర్చనీయాంశమైంది.జిల్లాలో ఎక్కడికి వెళ్లినా, భూముల సర్వే చేయాలంటే భారీగా ముడుపులిచ్చుకోవాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. ఉన్నతస్థాయి అధికారులు, కీలక ప్రజాప్రతినిధులు సూ చించినా, క్షేత్రస్థాయిలో మాత్రం లంచం ఇస్తే తప్ప భూ ములు, స్థలాల సర్వే చేయని పరిస్థితి ఉంది. సర్వేయర్ల కొరత పేరుతో ఔట్‌సోర్స్, కాంట్రాక్ట్ పద్ధతిలో సర్వేయర్లను సర్వేలకు పంపిస్తున్నారని, దీంతో వాళ్లు బాధ్యతారాహితంగా ఎవరికి ముడుపులిస్తేవారికి అనుకూలంగా సరిహద్దులు ఏర్పాటు చేస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. తా జాగా, శుక్రవారం ఏసీబీకి చిక్కిన సర్వేయర్ సైతం అవుట్‌సోర్స్ ఉద్యోగే కావడం గమనార్హం. అప్లికేషన్ సీనియార్టీ, రికార్డులు, నక్షాల ప్రకారం సర్వేకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా ఉన్నది ఉన్నట్టు తేల్చాల్సిన సర్వేయర్లు ముడుపులిచ్చివారికి అనుకూలంగా రిపోర్టులిస్తున్న ఘటనలు జిల్లా లో పలుమార్లు వెలుగులోకి వచ్చాయి. ముడుపులిచ్చినవారికి అనుకూలంగా హద్దులు నిర్ణయించిన సందర్భాల్లో భూవివాదాలున్న వారిమధ్య ఘర్షణలు, కొట్లాటలతో పోలీ సు కేసుల వరకు వెళ్లిన సంఘటనలూ ఉన్నాయి.అడ్డగోలుగా సరిహద్దుల నిర్ధారణ సర్వేయర్లకు ముడుపులిస్తే అనుకూలంగా సరిహద్దులు పెట్టేస్తుండడంతో ఘర్షణలు, గొడవలు జరగడంతో పాటు పరస్పరదాడులు, కేసులు నమోదవుతున్నాయి. సర్వే ఎవరు చేయించినా, దరఖాస్తు ఎవరు పెట్టుకున్నా ఆ భూ మికి నాలుగు దిక్కుల హద్దుల్లో ఉన్నవారికి సైతం నోటీసులిచ్చి, వారి సమక్షంలోనే దరఖాస్తుదారుల భూమిని నిర్ధారించి హద్దులు నిర్ణయించాలి. టీఫన్లు, నక్షాలు, రెవెన్యూ రికార్డులతో పాటు సర్వేనెంబర్లు సరిపోల్చుకొని, పక్కాగా ఈ సర్వే చేయాలి. ఈ నిబంధనలేవీ క్షేత్రస్థాయిలో అమలు చేయ డం లేదని పలువురు వాపోతున్నారు. మిర్యాలగూడడివిజన్‌లో నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన ఓ గ్రామం లో భూయజమాని సర్వేకు దరఖాస్తు చేసుకోగా, అతడు సుమారు రూ.లక్షవరకు ముడుపులు తీసుకొని హద్దులు నిర్ధారించడంతో అది పెద్దవివాదంగా మారింది. ఒక్కోచోట పలు పర్యాయాలు దరఖాస్తు చేసుకున్నా సర్వే కురాని అధికారులు, ఉద్యోగులు ఇక్కడ మాత్రం సదరు భూయజమాని ఎన్నిసార్లు పిలిస్తే అన్ని పర్యాయాలు సర్వేకు వచ్చి దాయాది భూమి కొనుగోలుచేసిన వారిని ఆక్రమణకు పాల్పడ్డారంటూ నివేదికలు ఇస్తుండడంతో సిబ్బంది ముడుపుల బాగోతం వెలుగుచూసింది.ముడుపులిస్తేనే సర్వేలు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భూముల సర్వే చేయాలంటే ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. నిబంధనల ప్రకారం మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని, సీనియార్టీ ప్రకారం సర్వేకు రావాలని కోరితే, సిబ్బంది లేరని, డిప్యూటేషన్‌పై వేరే ప్రాంతంలో పనిచేస్తున్నామని తప్పించుకుంటున్నారు. నిబంధనల ప్రకారం సర్వేకు దరఖాస్తు చేసుకున్న 45 రోజుల్లో పని పూర్తిచేయాల్సి ఉండగా, వందలాది దరఖాస్తులు ఏడాది గడిచినా సర్వేకు నోచుకోలేదు. ముడుపులిస్తే మాత్రం ప్రైవేట్ సిబ్బంది సహా భూముల వద్ద వాలి సర్వేచేసి హద్దులు నిర్ధారిస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా, సాకులతో తప్పించుకోవడమే తప్ప సర్వే మాత్రం చేయడం లేదని పలువురు బాధితులు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. జిల్లాలో ఏడుగుంటల భూమికే రూ.12వేల లంచం తీసుకున్నారంటే లంచాల డిమాండ్ ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది. ఆయకట్టు ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో అయితే సర్వే చేస్తే ఎకరాకు రూ.20వేల వరకు డిమాండ్ చేస్తున్నారని, మిగిలిన చోట్లా ఎకరాకు రూ.10వేలకు మించి ఇవ్వకపోతే సర్వే వ్యవహారం ముందుకు సాగనీయడం లేదని వాపోతున్నారు. నాలుగు ఎకరాలకు మించి సర్వే చేయాలంటే కనీసం రూ.50వేలు చెల్లించకతప్పడం లేదని బాధితులు తెలిపారు.నార్కట్‌పల్లి మండలం నెమ్మానికి చెందిన ఓ పట్టాదా రు ముడుపులివ్వకుండా తన భూమిని సర్వేచేయాలని అధికారుల చుట్టూ తిరిగితే పనికాలేదని, చివరికి మూడెకరాలకు రూ.50వేల లంచమిస్తే సర్వే చేశారని, మళ్లీ అందులోనూ తప్పులున్నాయని, సరిహద్దు సమస్య వస్తే చివరికి గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో సర్దుబాటు చేసుకొని రాజీపడాల్సి వచ్చిందని తెలిపాడు.చండూరు మండలం కొండాపురంలో ఇద్దరు రైతుల మధ్య సరిహద్దు పంచాయయితీ నెలకొనడంతో ఓ రైతు తన భూమిని తేల్చాలంటూ సర్వేకు దరఖాస్తు చేసుకున్నాడు. సర్వే నిర్వహించిన మండల సర్వేయర్ కొలతలు నిర్వహించి, ఆ దరఖాస్తుదారుడికి అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చాడు. అయితే ఇది సరికాదని, తనకు అన్యాయం జరిగిందని ఇంకో రైతు జిల్లా సర్వేయర్‌కు దరఖాస్తు చేసుకోగా, వారు నిర్వహించిన సర్వేలో ఈ రైతుకు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చారు. దీంతో ఇద్దరు సర్వేయర్లు రెండు రకాల రిపోర్టులివ్వడంతో రైతుల మధ్య వివాదం చెలరేగి గొడవపడ్డారు. పోలీసస్టేషన్‌లోనూ కేసులు పెట్టుకున్నారు. చివరికి పెద్దమనుషుల సమక్షంలో ప్రైవేట్ సర్వే చేయించుకున్నా, ఇరువర్గాలు ఆమోదించకపోవడంతో ప్రస్తుతం ఆ భూమిని సాగుచేయకుండా వదిలేశారు.దామరచర్ల మండలం కేశవాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో ఓ భూయజమాని సర్వేకు దరఖాస్తు చేసుకోగా, గత ఏడాది సెప్టెంబరులోనే నోటీసులిచ్చినా, నేటికీ సర్వే చేయలేదు. సర్వేయర్లు బిజీగా ఉన్నారనే కారణం చెబుతున్నారని, ఏదోరకంగా సర్వే చేయించుకోవాలని ప్రయత్నిస్తున్నామని పేరు చెప్పడానికి ఇష్టపడని సదరు భూయజమాని తెలిపాడు.కట్టంగూరు మండలం పిట్టంపల్లిలో రెండు కుటుంబాల మధ్య భూవివాదం ఉంది.

## అవయవదానానికి

# ముందుకు రావాలి



**భువనగిరి నవభూమి :** ఆపదలో ఉన్న వారికి జీవం పోసేందు కు, మృత్యువుకు దగ్గరైన వారి అవయవాలు దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు రావాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. భువనగిరి జిల్లా ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడారు. రక్త, అవయవదానాల తో ప్రాణదాతలు కావాలన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడు అందరూ రక్తదానం చేయాలని, అనుకోని ప్రమాదాలతో గాయపడి, మృత్యువుకు దగ్గరైన వారి అవయావాలను దానం చేసేందుకు కుటుంబసభ్యులు ఔదార్యం చూపాలన్నారు. జిల్లా ఆస్పత్రిలో రక్తనిల్వలు పెంచేందుకు త్వరలోనే మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, మరిన్ని వైద్య సేవల పెంపే లక్ష్యంగా భవన నిర్మాణం తదితర పనులను చేపట్టినట్లు తెలిపారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస డాక్టర్ శ్రీశైల చిన్నానాయక్, సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్ పరిశీలన ఈ నెల 27న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ను పకడ్బందీగా నిర్వహించనున్నట్టు కలెక్టర్ తెలిపారు. భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. పోలింగ్ సజావుగా సాగేలా ఏర్పాట్లు చేయాలని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.గర్భిణుల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు (భువనగిరి కలెక్టరేట్, ఆంధ్రజ్యోతి): గర్భిణుల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గర్భిణుల్లో హైరిస్క్ కేసులపట్ల మహిళా ఆరోగ్య కార్యకర్తలు తీసుకోవాల్సిన అంశంపై ఆర్మన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో శు క్రవారం జరిగిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేలా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శిల్పిని, పీవో డాక్టర్ సాయిశోభ, వి.అంజయ్యా, తదితరులు పాల్గొన్నారు.పదో తరగతి విద్యార్థులకు జనరల్ నాలెడ్జ పెంపొందించేందుకు జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22న టాలెంట్ టెస్ట్ నిర్వహించనుండడం అభినందనీయమని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. పరీక్షల కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ భాస్కర్, పేరపు ఆనంద్, శ్రీకాంత్, సంపత్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి

# స్వసంత్ర సమరయోధుడు ధర్మభిక్షానికి ఘన నివాళి

## ధర్మభిక్షానికి నివాళులర్పిస్తున్న కల్లుగీత పారిశ్రామిక సంఘ సభ్యులు




**భూదాన్‌పోచంపల్లి నవభూమి ఫిబ్రవరి 15** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శనివారం మాజీ ఎంపీ స్వసంత్ర సమరయోధుడు బొమ్మ గాని ధర్మభిక్షం 103వ జయంతిని పట్టణ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గునిగంటి మల్లేశం గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలసేవా కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ధర్మబిక్షమని ఆయన అన్నారు ఆయన చూపించిన నిస్వార్థం, త్యాగం, దాన గుణాలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తంతరపల్లి వెంకటేష్ గౌడ్, మక్తాల పోచయ్య గౌడ్, కండే యాదయ్య గౌడ్, చెరుకు అంజయ్య గౌడ్, బండి యాదగిరి గౌడ్, కొయ్యడ నరసింహ గౌడ్, సారా బాలయ్య గౌడ్, చెరుకు మల్లేష్ గౌడ్, తంతారపల్లి శ్రీనివాస్ గౌడ్, కట్కూరి పాండుగౌడ్, వేముల సుమన్ గౌడ్, తండ కిషన్ గౌడ్, కొండ యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల పదవీకాలం 6 నెలలు పొడిగింపు హర్షణీయం



**కోదాడ ఫిబ్రవరి15(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవో 74 ను విడుదల చేయడం హర్షనీయమని పిఎసిఎస్ చైర్మన్ లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి ఆరు నెలలు పొడిగించడం అభినందనీయమని అన్నారు. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. నల్గొండ డిసిసిబి సహకారాలతో సహకార సంఘాలను అభివృద్ధి పదంలో నడిపిస్తామని కోదాడ నియోజకవర్గం పిఎసిఎస్ చైర్మన్లు తెలిపారు. సంఘం సభ్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కొండ సైదయ్య,కాపుగల్లు చైర్మన్ నంబూరి సూర్యం, ఎర్రవరం చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, అనంతగిరి చైర్మన్ డేగ బాబు, కోదాడ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, చిమిర్యాల చైర్మన్ కొత్త రఘుపతి, చిలుకూరు చైర్మన్ జనార్ధన్, నడిగూడెం చైర్మన్ కొల్లు రామారావు, బేతవోలు చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పట్టణంలో చక్కెర్లు కొట్టి తీసిన హెలికాప్టర్ డ్రోన్



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 15:-** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో నక్ష కోసం రెండు రోజుల పాటు సాగిన సర్వే శనివారం సాయంత్రం ముగిసింది. పట్టణంలో హెలికాప్టర్ డ్రోన్ లు చక్కర్ల పై చక్కెర్లు కొట్టి నక్ష సిద్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ నిర్వహించాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో 10 మున్సిపాలిటీలు అందులో మిర్యాలగూడ ఒకటి ఉండటంతో తొలుత డిజిపిఎస్ సర్వే చేసి 3 భాగాలుగా విభజించి హెలికాప్టర్, డ్రోణేలతో శుక్ర, శనివారాల్లో నిర్వహించారు. శుక్రవారం, శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు నాలుగేసి హెలికోప్టర్, డ్రోన్ చక్కర్లు కొట్టాయి. తెలియని ఏమిటో అని ఆశ్చర్యంగా చూశారు. మొత్తం మీద సర్వే నంబర్లు, ఇంటి నంబర్ల మారనున్నాయి.

## గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో

# జిల్లా కలెక్టర్ పర్యటన

















**గరిడేపల్లి నవభూమి** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని (కే.వి.కే) సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వి.కె.లో జరుగుతున్న వివిధ శిక్షణ కార్యక్రమాలు, విస్తరణ కార్యక్రమాలు మరియు రైతులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. కె.వి.కె. శాస్త్రవేత్తలు కలెక్టర్ కే.వి.కే లో ఉన్న భూసార పరీక్షల కేంద్రం, జీవనఎరువుల ఉత్పత్తి కేంద్రం, అజోల్ల యూనిట్, నేరుగా విత్తే పద్ధతిలో వరి సాగు, షేడ్ నెట్ లో కూరగాయల నారు పెంపకం, వర్మి కంపోస్ట్ యూనిట్, చేప పిల్లల పెంపకం, సెరికల్చర్ యూనిట్, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ సందర్శించి రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందని తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయం, పంటల మార్పిడి, మరియు నూతన వ్యవసాయ సాంకేతికతలపై రైతులకు వివరించాలని తెలియజేశారు. కలెక్టర్ ఈ కార్యక్రమాలను ప్రశంసించి, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు మరియు వ్యవసాయ రంగంలో సుస్థిరత సాధించేందుకు ఈ విధమైన కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్శనలో హార్టికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులతో మాట్లాడి కోర్స్ యొక్క ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే కె.వి.కె. ద్వారా రైతులు పొందుతున్న ప్రయోజనాలను కే.వి.కే శాస్త్రవేత్తలు వివరించారు. మరియు మరింత సహకారం రైతులకుఅందించాలని ఆదేశించారు. కలెక్టర్ కే.వి.కే గడ్డిపల్లికి జరిగే కార్యక్రమాలకు భవిష్యత్తులో మరింత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ బి. శ్యాం సుందర్ ప్రసాద్, హుజూర్నగర్ ఎడిఎ రవికుమార్ గరిడేపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్ కె.వి.కె గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి నరేష్, ఎ.కిరణ్ టి. మాధురి డి.ఆదర్శ్, యన్ సుగంధి మరియు కె.వి.కె సిబ్బంది ఏ.నరేష్, బి.ఉపేందర్, ఎం.సైదులు బి. రామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జి టీచర్ల ఆలనా పాలన పర్యవేక్షణలో 14 అంగన్వాడి కేంద్రాలు

◆ **58 ఆయా పోస్టుల ఖాళీ**

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 15:-** మిర్యాలగూడ సమీకృత శిశు మహిళా సంక్షేమ (ఐసిడిఎస్) అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని సుమారు 14 అంగన్వాడి కేంద్రాల్లో టీచర్స్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఇన్చార్జిల ఆలనా పాలన పర్యవేక్షణలో సాగుతున్నాయి. ప్రాజెక్టు పరిధిలో కొన్ని అంగన్వాడిల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రారంభించినట్లు తెలిసింది. వాటిలో బోధన టీచర్లను బోధన చేయాల్సి ఉంటుంది. అయితే ఈ విద్యాసంవత్సరం ఏదో విధంగా గడిచి పోతుంది. వచ్చే విద్యాసంవత్సరం నుండి అన్ని అంగన్వాడిల్లో ప్రారంభించే అవకాశం ఉంది. అయితే మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలోనే సంవత్సరం నుంచి 14 పోస్టులు ఖాళీలుంటే వేరే ప్రాజెక్టు పరిధిలో ఇంకా ఎన్నీ పోస్టులున్నాయో మరి ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ఎలా సాగుతుందని ప్రజలు అంటున్నారు. ఇన్చార్జిలుగా ఉండి అంగన్వాడిల్లో పాలన చూడాల్సిన అదనపు బాధ్యత వారిపై ఉంది. ఇన్ని ఖాళీలు ఉంటే ఎలా అని అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. అదేవిధంగా అంగన్వాడి ఆయాల పోస్టులు 58 వరకు ఖాళీలున్నాయి. ఇటీవల అర్హత ఉన్న 29 మంది ఆయాలు మినీ అంగన్వాడి టీచర్స్ గా పదోన్నతి పొందడం వల్ల ఖాళీలు పెరిగాయి. టీచర్లు లేని ఆయాలు, ఆయాలు లేని చోట టీచర్లు బాధ్యతలు నిర్వహిస్తూ అంగన్వాడి బండిని నడుపుతున్నారు. ఈ విధంగా ఉంటే సజావుగా ఎలా సాగుతాయని తల్లిదండ్రులు అంటున్నారు. వెంటనే ఖాళీలు భర్తీ చేసి అంగన్వాడీలను సమర్థవంతంగా నడపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత దృష్టికి



తీసుకురాగా ఖాళీల గురించి ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్టు తెలిపారు. ఖాళీలలో ఇంచార్జీలుఏ లోటు రాకుండా సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆమె తెలిపారు. ఎన్నికల కోడ్ పూర్తి కాగానే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలసి ఉందని అనంతరం భర్తీ చేసేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు ఆమె తెలిపారు.

# సమష్టిగా పని చేసి పార్టీని బలోపేతం చేద్దాం

## కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్





**కోదాడ ఫిబ్రవరి 15(నవభూమి ప్రతినిధి)** బిఆర్ఎస్ పార్టీని వీడిన నేతలంతా తిరిగి సొంతగూటికి రావాలని సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం దుర్గాపురం లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు కౌన్సిలర్ అలవాల అపర్ణ వెంకట్ కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన ఓడిన నిత్యం అందుబాటులో ఉండే నాయకుడి ని పోగొట్టుకున్నందుకు ప్రజలందరూ బాధపడుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మళ్ళీ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అంటూ ఆత్రుతతో ఎదురు చూడడంతో పాటు పార్టీని వీడిన నాయకులంతా తిరిగి సొంతగూటికి చేరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సర్వేల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఎలా మభ్యపెడుతుందో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. పార్టీని వీడిన నాయకులంతా తిరిగి వచ్చేయాలని అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మామిడి రామారావు ,కందుల చంద్రశేఖర్, కర్ల సుందర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, సంగిశెట్టి గోపాల్, రామకృష్ణ దొంగరి శ్రీను, అభిదర్ నాయుడు, కృష్ణ, వెంకటనారాయణ, హుస్సేన్, ఎలుగురి హరి, తిరపయ్య, మణికంఠ, భూమా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు



**గరిడేపల్లి నవభూమి:** లుంబా తండ గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా గిరిజను లందరికి సకాలంలో మంచి పంటలు పండాలని అందరికీ ఆరోగ్యంగా ఉండాలని సంత్ సేవలాల్ మహారాజ్ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని భోగ్ బండారు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది గిరిజనుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు జయంతి సందర్భంగా లుంబా తండ గ్రామంలో గిరిజన నాయకులు అందరు కలిసి శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గుగులోతు కృష్ణ నాయక్, గుగులోతు బాబు నాయక్, గుగులోతు రాంబాబు నాయక్, గుగులోతు పుల్ సింగ్ నాయక్ ,శ్రీను నాయక్ ,నాగు నాయక్, సైదా నాయక్, కుర్మా నాయక్, రవి నాయక్, రూపావత్ సోమ్లా నాయక్,గుగులోతు బాబు నాయక్ ,సైదా నాయక్, నాగు నాయక్ తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు



# ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి

## ◆ సేవలాల్ ఆశయాలు ఆచరణీయం, ఆదర్శనీయం:ఎంఎల్ఏ బిఎల్ఆర్















**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 15:-** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ ఆశయాలు ఆచరణీయమని మిర్యాలగూడ, నకిరేకల్, తుంగతుర్తి శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, వేముల వీరేశం, మందుల సామేలు అన్నారు. సంత్ సేవలాల్ 286వ జయంతి సందర్భంగా శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం నుండి బంజారా భవన్ వరకు బంజారా వేషధారణ నృత్యాలు ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ,డ్యాన్స్ ప్రజలను ఆకట్టుకుంది. అనంతరం బంజారా భవన్ లో మహాబోగ్ బండరో కార్యక్రమం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ బంజారా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పశు పక్ష్యాదులు బాగుండాలని సేవలాల్ మహారాజ్ కోరుకున్నారని చెప్పారు. బంజారాల ఒకే దగ్గర వుండాలని, సమస్యలను ఐక్యంగా ఉండి పరిష్కరించుకోవాలని సేవలాల్ సూచించారని తెలిపారు. ఆయన సూచించిన మార్గంలో బంజారాల పయనించాలని కోరారు. మొదట జయంతి ఉత్సవాలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ నారాయణ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్, మాజీ ఎంపీపీ నందిని రవితేజ, హతిరాంనాయక్, డి.చిట్టిబాబు, నాగునాయక్, సిద్ధునాయక్, డి.రవి నాయక్, మాన్యనాయక్, లింగానాయక్, ఎంఇఓలు రవినాయక్, బాలాజీనాయక్, లక్ష్మణ్, బాలు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, శ్రీహరి, జవహర్, రవినాయక్, తిరుపతి, భాష్య, భీమ్లు, భాబుసింగ్, చందు, సేవా, మంగ్యానాయక్, అశోక్, గణేష్, మోహన్,అరుణ, సైదులు, కృష్ణకాంత్,నాయకులు మాజీ కౌన్సిలర్ రవినాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## పీఏసీఎస్ పాలకవర్గాల గడువు

# మరో ఆరు నెలలు పొడిగింపు

**నల్లగొండ, నవభూమి :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల గడువు శుక్రవారంతో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ గడువును మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 108 సహకార సంఘాలు ఉన్నాయి. పాలకవర్గాల గడువు ముగియడానికి ముందే రాష్ట్రంలోని అన్ని డీసీసీబీల చైర్మన్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సొసైటీలు, సహకార బ్యాంకుల అభివృద్ధి కోసం మరికొంత కాలం పాటు పాలకవర్గాల గడువు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలను జూన్ వరకు వాయిదా వేసిన నేపథ్యంలో ఇప్పట్లో సహకార సంఘ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశాలు కూడా లేవు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పాటు గడువు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. పాలకవర్గాల గడువు పెంచినందుకు డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వర్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. పీఏసీఎసల పాలకవర్గం గడువు, డీసీసీబీల పాలకవర్గం పొడిగింపుతో బ్యాంకుల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.



# చిన్న గట్టు లింగమంతుల జాతర సందర్భంగా

## రాష్ట్ర స్థాయి ఎడ్ల పందెలు ప్రారంభం

## ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ ముత్త వరపు పాండురంగారావు









**కోదాడ ఫిబ్రవరి 15 (నవభూమి ప్రతినిధి)** చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పందెలను డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి, అమర్ నాయిని వెంకటేశ్వరరావు, గంగవరపు లక్ష్మణరావు, రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి లు పాల్గొన్నారు. ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తొలగించడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యరమాల బెంజిమాన్,ముంద్ర శివరామకృష్ణ, మాజీ ఎంపీటీసీ క్రాంతి కుమార్, అల్సగాని శరభయ్య, ముంద్రా రంగారావు, నల్లపాటి నరసింహారావు, కోళ్ళూరి రామారావు, ఎస్సై అనిల్ రెడ్డి, మాగంటి ముత్తయ్య, యారమాల శ్రీను గోసు గోపినాథ్, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలి

## గిరిజన జాతిరత్నం సంత్ సేవాలాల్ మహారాజ్

## కోదాడలో ఘనంగా సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలు

**కోదాడ ఫిబ్రవరి 15(నవభూమి ప్రతినిధి)** సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డిఓ సూర్యనారాయణ లు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ బానోత్ బాబు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గిరిజన జాతి అభివృద్ధి కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన జీవిత చరిత్రను భావి తరాలకు తెలియచెప్పాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకువెళ్లి సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల విద్యార్థులు బంజారా పాటలకు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆట, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, డాక్టర్ దశరథ నాయక్, ఎమ్మార్వోలు హిమబిందు, సరిత, వాజీద్, ఎండిఓ రామచంద్రరావు, కమిటీ అధ్యక్షులు బానోతు బాబు నాయక్, ఉపాధ్యక్షులు భూక్య రవి నాయక్, మాలోత్ సైదా నాయక్, బర్మావత్ రాజు నాయక్, బానోతు నందాలల్ నాయక్, హాజీ నాయక్, హనుమాన్ నాయక్, రాము నాయక్,భవ సింగ్, రఘు తదితరులు పాల్గొన్నారు.







# వైటిపిఎస్‌లో ప్రమాదంలో గాయపడ్డ వారిని పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 15:-** దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలోనీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో జరిగిన ప్రమాదంలో వేడి బూడిద మీద పడి గాయపడి హైదారాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం బిహెచ్ఇఎల్ వారికి పవర్ మెక్ , కంట్రాక్టర్ సత్యనారాయణకు ఫోన్ చేసి గాయపడిన వారికి కావాల్సిన అన్ని వైద్య సేవలు దగ్గరుండి చూసుకోవాలని అన్నారు. అందులో తీవ్రంగా గాయపడిన ముగ్గురు కోలుకొని తిరిగి ఇంటికి వచ్చే వరకు కావాల్సిన అన్ని సదుపాయాలు అందించాలని ఆదేశించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు









# మస్జిద్ సరాయే మీరాలం బాధ్యతలు చేపట్టిన వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్

## టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో పంచనామా





**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 15:-** మిర్యాలగూడ పట్టణంలోని మస్జిద్ సరాయే మీరాలం కమిటీ గడువు ముగిసిన తర్వాత రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డి) టాస్క్ ఫోర్స్ మహమ్మద్ ఆరీఫ్ అలీ ఖాన్ పర్యవేక్షణలో నల్లగొండ జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ అండ్ ఆడిటర్ ఎండి.మహిమూద్ నిర్వహణ బాధ్యతలు శనివారం చేపట్టారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదేశాలతో అధికారులు మిర్యాలగూడకు చేరుకుని ఆగస్టు 2024లో కమిటీ పదవీ కాలం ముగిసిన అధ్యక్షుడు ఎండి. మహమూద్ అలీకి ఫోన్ చేసి పిలిచిన రాక పోవడంతో పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. మస్జిద్ గదులలో, దుకాణాలలో ఉన్న వారు అద్దె వక్ఫ్ ఇన్స్పెక్టర్ కు ఇవ్వాలని కోరారు. గత 36 సంవత్సరాలుగా ఒక్కరే అధ్యక్షుడిగా కొనసాగుతుండటంతో ప్రార్థనలకు వచ్చే వారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కలెక్టర్, సబ్ కలెక్టర్, బోర్డు చైర్మన్, సిఇఒకు ఫిర్యాదు చేయగా అధికారులు కదిలి వచ్చారు. కమిటీకి ఎన్నికల కోసం ప్రకటన జారీ చేస్తామని, పోటీ చేయాలనుకునే వారు ఏకగ్రీవంగా ఒక ప్యానెల్ సమర్పిస్తే వెంటనే ఆమోదం తెలిపే అవకాశం ఉందని రెండు, మూడు ప్యానెల్స్ వస్తే ఎన్నిక నిర్వహిస్తామని ఓఎస్డి పేర్కొన్నారు. మస్జిద్ కు వచ్చే వారి ఓటర్ జాబితా సిద్ధం చేసి ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సయ్యద్ ఇబ్రహీం, లీగల్ అడ్వైజర్ ఎండి.ఇమ్రాన్, సర్వేయర్ ఎండి.వాజిద్, ముసలియన్నున్నారు.

# పద్మశాలీలను కులగణనలో తక్కువ శాతం చూపించిన సర్వే

## బిసి జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 15:-** రాష్ట్ర ప్రభుత్వం కులగణలో వెల్లడైనా గణాంకాలలో పద్మశాలి కులంలో 12 లక్షలపై జనాభా ఉన్నారని తాజా సర్వేలో ప్రభుత్వం తెలిపిందని బిసి జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్ అన్నారు. శనివారం పద్మశాలిల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దరిదాపు 15-16 లక్షల పద్మశాలి కులస్తులు ఉన్నారనీ శ్రీనివాస్ అన్నారు. పద్మశాలి కులస్తులు గత 13 సంవత్సరాల క్రితమే 12 లక్షల పద్మశాలీలు ఉన్నారని గతంలోనే తెలిసినది, కానీ ఇప్పుడు ప్రభుత్వం పద్మశాలీలను సర్వలో భాగంగా తక్కువ శాతం చూపించటం బాధాకరమైన విషయం గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేయడం జరిగినది కానీ వెల్లడించలేదు, గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ గణాంకాలను వెల్లడించినట్లయితే పద్మశాలి కులస్తులు దరిదాపు 15 లక్షల నుండి 16 లక్షల జనాభా ఉండే అవకాశం ఉంది, ప్రభుత్వం మళ్లీ కులగణన లెక్క చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించినందున అన్ని కులాల వారు సంతోషం వ్యక్తం చేస్తూ కులగణన పాక్షికంగా అన్ని కులాల వారి లెక్క జరిపించాలని ప్రభుత్వాన్ని పద్మశాలి కుటుంబాల తరపున విన్నవించుకుంటు పద్మశాలి కులస్తులు ప్రతి ఒక్కరు కులగణలో పేర్లు పద్మశాలి కులం నమోదుకు ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి సహకరించాలని, అదేవిధంగా అన్ని కులాల వారు నమోదు చేసుకోవడంలో భాగస్తులు కావాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ నల్గొండ సూర్యాపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యేశాల విశ్వకుమార్, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు గజ్జి వెంకటేశం పాల్గొన్నారు.



# మిర్యాలగూడ మండలంలోఎంపీటీసీ,జడ్పిటీసి ఎన్నికలకు 99 పోలింగ్ కేంద్రాలు



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 15:-** ఎంపీటీసీ జెడ్పిటిసి 2025 ఎన్నికలు నిర్వహించుటకు కొరకు పోలింగ్ కేంద్రాల తుది జాబితా శనివారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయములో ప్రజల కోసం నోటీసు బోర్డుపై పెట్టామని ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ తెలిపారు .మండలము యందు 19 ఎంపీటీసీ స్థానములు ఉన్నవన్నారు అందులో 27,488 మంది పురుషులు, 28,467 మంది స్త్రీలు, 7 ఇతరులు మొత్తం 55,962 మంది ఓటర్లు నమోదు అయి ఉన్నారన్నారు. మిర్యాలగూడ మండలంలో మొత్తం 99 పోలింగ్ కేంద్రములు ఏర్పాటు చేశామన్నారు.

# గిరిజన తండాలలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలి

## సేవాలాల్ సేన మండల అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్



**గరిడేపల్లి నవభూమి** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న అన్ని గిరిజన తండాలలో శ్రీ శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ కోరారు గిరిజన జాతి కోసం అనేక కార్యాచరణ భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహించిన గిరిజన బాంధవుడు గిరిజన జాతి ముద్దుబిడ్డ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఈనెల 15 నుండి 28వ తారీకు వరకు 15 రోజులపాటు ఈ ఉత్సవాలు నిర్వహించుకోవచ్చు అని వారు అన్నారుఅన్నిగ్రామాలలో ఉన్న పెద్దలను గౌరవించి భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించి గిరిజన తల పాగాలతో గ్రామ గ్రామాన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించి ప్రతి ఒక్క గిరిజన యువతీ యువకులకు తెలిసే విధంగా ఉండాలని వారు అన్నారు

# వైటీపీఎస్ ప్రమాదంలో కాలిన కార్మికులను ఆదుకుంటున్న సబ్ కలెక్టర్ అమిత్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 15:-** మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలోనీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కాలిన బూడిదలో ప్రమాద కాలిన ఐదుగురిని హైదరాబాద్ డిఆర్డిఓ అపోలో ఆసుపత్రిలో శనివారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ ప్రమాదంలో కాలిన గాయాలకు గురైన వారిని మిర్యాలగూడ, దామరచర్ల తహశీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్ నాయక్, వైటిపిఎస్, జెన్కో, బీహెచ్ఈఎల్ అధికారులతో కలిసి గాయపడ్డ బాధితుల కుటుంబాలను కలిసి గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరినట్టు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అవసరమైన అన్నీ విధాల సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు.



# జిల్లాలోనే తొలి సేవాలాల్ ఆలయం



**రాజాపేట, నవభూమి :** గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతసేవాలాల్ ఆలయాన్ని జిల్లాలోనే మొదటిసారి రాజాపేట మండలంలోని పుట్టగూడెం గ్రామంలో గ్రామస్థులు నిర్మిస్తున్నారు. గ్రామంలో 250 పైగా కుటుంబాలు ఉండగా 1800 జనాభా ఉంది. గ్రామంలోని గిరిజనులు అంతా తలా కొంత పోగుచేసి సుమారుగా 70 లక్షల రూపాయల అంచనాతో ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు 16 లక్షల రూపాయలు వెచ్చించి ఆలయ గోపురాన్ని నిర్మించారు. ఆలయంలో సంతసేవాలాల్, మేరా మారి, సీత్లాభవాని, విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయం వద్ద భక్తులకు వసతి సౌకర్యాలను కల్పిస్తున్నారు. 6 నెలల్లో ఆల యం పూర్తికానుంది. దీంతో పాటు గిరిజనుల సాంస్కృతిక సంప్రదాయాలకు అద్దం పట్టేటట్లుగా నిర్మాణం సాగించనున్నారు.నిధులు సేకరణ ఇలా..ఆలయ నిర్మాణం కోసం గ్రామస్థులు విరాళాలను అందిస్తున్నారు. గ్రామంలో ఏ విధమైన వివాదాలు జరిగినా గ్రామంలోనే పరిష్కరించుకుని, కొంత నగదును ఆలయానికి విరాళంగా అందజేస్తున్నారు. కొంత మంది దాతల సహకారంతో నిధులు సేకరణ జరిపి నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నారు.నేడు సేవాలాల్ జయంతి సంతసేవాలాల్ జయంతిని శనివారం మండలంలోని పుట్టగూడెంలో గిరిజనులు ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయమే తమ ఇళ్లను శుభ్రం చేసుకుని గ్రామస్తులందరూ పిల్లపాపలతో సేవాలాల గుట్ట పైకి డప్పువాయిద్యాలతో తరలివెళ్తారు. ప్రతీ ఇంటి నుంచి నీటిని తీసుకువెళ్లి, మేరామారి, సంతసేవాలాల్ విగ్రహాలకు జలాభిషేకం నిర్వహిస్తారు. యజ్ఞంతో పాటు బోగ్‌పాండారు నిర్వహించి మొక్కులను చెల్లించుకుంటారు. కొద్దిసేపు తమ గ్రామస్థులతో సంప్రదాయాలు, తదితర అంశాలను చర్చించుకుంటారు. గ్రామస్థులందరూ ఐక్యంగా ఒకే దగ్గర కలుసుకొని సంప్రదాయాలు తమ కట్టుబాట్లు తదితర అంశాలను చర్చించుకుంటారు. అనంతరం గ్రామస్థులందరూ సహపంక్తి వనభోజనాలను నిర్వహిస్తారు.జిల్లాలోనే మొదటిది పుట్టగూడెంలో నిర్మిస్తున్న సంతసేవాలాల్ ఆలయం జిల్లాలోనే మొదటిది. ఇప్పటివరకు 15 లక్షల రూపాయలు వెచ్చించాం. ఆలయ నిర్మాణ కొంతవరకు జరిగింది. మరో ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి కానుంది.

# కమ్యూనిస్టులను ఆదరించాలి: జహంగీర్

**చౌటుప్పల్ నవభూమి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఆదరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి.జహంగీర్ కోరారు. చౌటుప్పల్ పట్టణంలోని కందాళ రంగారెడ్డి భవనలో శుక్రవారం సీపీఎం మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ, స్వార్థంతో పదవుల కోసం పాకులాడే బూర్జువా పార్టీల నాయకులు డబ్బు సంచులు, మద్యం బాటిల్స్ తో ఎన్నికల్లో దిగేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని, అలాంటి వారిని తరిమి కొట్టాలని ఆయన అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వం పై ప్రజల్లో రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతుందని ఆయన అన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూరుగు కృష్ణా రెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, నాయకులు పొట్ట శ్రీనివాస్, చీరిక సంజీవ రెడ్డి, పల్లె మధు కృష్ణ ,ఎ. నందీశ్వర్, సీహెచ్. వెంకటేశం, కొండె శ్రీశైలం, చింతల సుదర్శన, బి. నరేష్, శ్రీకాంత, సుజిత, అలివేలు, రాజు తదితరులు పాల్గొన్నారు.